క్లుప్తంగా

సర్పంచ్‌లుగా అదనపు బాధ్యతలు



ఏర్వ సంజమ్మ



పద్మావతమ్మ



జగదీశ్వరరెడ్డి

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలోని మూడు గ్రామాల సర్పంచ్‌లు అనారోగ్య కారణాల దృష్ట్యా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఆ స్థానాల్లో ఉప సర్పంచ్‌లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం జిల్లా పంచాయతీ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. లింగాల, చిన్నకొప్పెర్ల, వల్లంపాడు గ్రామాల సర్పంచ్‌ లు వెంకటసుబ్బమ్మ, విజయలక్ష్మి, ఓబుళపతిరెడ్డి తమ పదవీ కాలానికి ఆరు నెలలు పాటు సెలవు పెడుతూ ఇటీవల ఎంపీడీఓ సయ్యదున్నీసాకు సెలవు మంజూరు పత్రాలను అందజేశారు. ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లుగా ఉన్న ఏర్వ సంజమ్మ, పద్మావతమ్మ, జగదీశ్వరరెడ్డికి సర్పంచ్‌లుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు



నాల్గవ వార్డులో సిసి రోడ్డును పరిశీలిస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌, వైస్‌చైర్మన్‌లు

డోన్‌ : పట్టణంలో మౌలిక వసతుల కల్పనలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్‌ చైర్మన్‌ సప్తశైల రాజేష్‌ తెలిపారు. పట్టణ పరిధిలోని నాల్గవ వార్డులో వైస్‌ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్‌, జాకీర్‌ హుసేన్‌లతో కలిసి ఆయన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం పరిశీలించారు. ప్రతి వార్డుకు రూ.20లక్షల చొప్పున 32 వార్డుల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారని ఈ సందర్భంగా చైర్మన్‌ పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ దినేష్‌గౌడ్‌, ఏఈ సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

బనగానపల్లె రూరల్‌ : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అల్లె శివనాగిరెడ్డి(55) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాటసాని సోదరుడు అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌ కాటసాని తిరుపాల్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లె సురేష్‌రెడ్డి, అల్లె వెంకట సుబ్బారెడ్డి, అల్లె బాలిరెడ్డి, అల్లె ఈశ్వర్‌రెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, బాలసుబ్బారెడ్డి, శశిరెడ్డి, శ్వేతవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పాతపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌ క్యాంప్‌

బనగానపల్లె: మండలంలోని పాతపాడు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌ క్యాంప్‌ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. ప్రత్యేక వైద్యులతో పాటు టెక్నీషియన్స్‌ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేస్తారన్నారు. రోగుల పరిస్థితి మేరకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఆపరేషన్ల చేయించుకునేందుకు రెఫర్‌ చేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

రేపు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

డోన్‌ టౌన్‌ : పట్టణంలోని 132 కేవీ డోన్‌ సబ్‌ స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో కారణంగా ఈ నెల 21వ తేది శనివారం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుదని ఏఈ నాగేశ్వరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంతో పాటు యు.కొత్తపల్లె, మల్యాల, కొచ్చెర్వు, జగదుర్తి, దేవరబండ, పేరంటాలమ్మగుడి తదితర సబ్‌ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కరెంటు ఉండదన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి ఉదయం 5 నుంచి 10గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7గంటల వరకు కరెంట్‌ సరఫరా చేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతులను ఆదుకోవాలి

ప్యాపిలి: ఖరీఫ్‌లో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, జగదీశ్‌ డిమాండ్‌ చేశారు. గురువారం వారు ప్యాపిలిలో సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సరైన వర్షాలు లేక పోవడంతో కరువు ఛాయలు కమ్ముకున్నాయన్నారు. పంట నష్టం వాటిల్లిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మోటారాముడు, ఏఐవైఎఫ్‌ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా కోశాధికారి సూర్యప్రతాప్‌, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ ...ప్రభుత్వ లక్ష్యం

- వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు
- మారుమూల పల్లెలకు సైతం మెరుగైన వైద్యం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



హెల్త్‌ క్యాంప్‌లో వైద్య సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



అంకిరెడ్డి పల్లె హెల్త్‌ క్యాంప్‌లో పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు

బనగానపల్లె : ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. విలేజ్‌ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్‌ కాన్సెప్ట్‌తో మారుమూల పల్లెల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నారని గుర్తు చేశారు. మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలో గురువారం ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో వైద్యులు శివశంకరుడు సోహెల్‌బాబు, ఫిరోజ్‌, మంగ్యానాయక్‌, శైలజ, లక్ష్మి 905 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్‌ క్యాంప్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే కాటసాని ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులతో మాట్లాడి ఆరోగ్య పరీక్షల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఏ కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు. వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ తహసీల్దార్‌ కిశోర్‌కుమార్‌రెడ్డి, ఈఓ ఖలీల్‌, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, అంబ టి రవికుమార్‌ రెడ్డి, సర్పంచ్‌ రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు రాఘవరెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, కొండారెడ్డి ఎంపీహెచ్‌ ఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.22 కోట్లతో నూతన ఏరియా వైద్యశాల నిర్మాణం

సీఎం వైఎస్‌ జగన్‌ వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని, యాభై పడకల కమ్యునిటీ ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రిగా పునరుద్ధరించారని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. ఈ మేరకు రూ.22 కోట్లతో చేపట్టిన వందపడకల నూతన ఏరియా వైద్యశాల నిర్మాణం పూర్తయిందని, త్వరలో సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తామని చెప్పారు. ఈ ఆసుపత్రికి సంబంధించి 20 మంది ప్రత్యేక వైద్యుల నియామకం కూడా చేపట్టామన్నారు. వైద్యశాల ప్రారంభం అయితే ఈ ప్రాంత ప్రజలు కర్నూలు, నంద్యాల పట్టణాలకు వెళ్లాల్సిన అవసరంలేకుండా మెరుగైన వైద్యం ఇక్కడ లభిస్తుందని వివరించారు.

పేదలకు వరం.. జగనన్న ఆరోగ్య సురక్ష

కోవెలకుంట్ల: పేద, సామన్య, మధ్య తరగతి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వరమని మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్‌, పట్టణ ఉప సర్పంచ్‌ జీసీఆర్‌ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నాల్గవ గ్రామ సచివాలయ పరిధిలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆయా కాలనీలకు చెందిన 691 మంది ఓపీ నమోదు చేసుకున్నారు. కోవెలకుంట్ల సీహెచ్‌సీ, దొర్నిపాడు, మాయలూరు పీహెచ్‌సీ డాక్టర్లు వెంకటలక్ష్మి, మెహజబీన్‌, నాగేంద్ర, రాబర్ట్‌ కెన్నేడి, అశోక్‌ 352 మంది మహిళలు, 339 మంది పురుషులకు వైద్య పరీక్షలు చేశారు. ఇందులో 31 చిన్న పిల్లలు, 13 మంది గర్భవతులకు, కంటి సమస్యలతో బాధపడుతున్న 124 మందికి కంటి పరీక్షలు, గుండె జబ్బులకు సంబంధించి 46 మందికి ఈసీజీ తీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యదున్నీసా, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, మేజర్‌ గ్రామ పంచాయతీ ఈఓ గోపినాథ్‌, గ్రామ సచివాలయ మండల కన్వీనర్‌ మధుసూదన్‌రెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ గీతాలక్ష్మి, హెల్త్‌ సూపర్‌వైజర్లు మునిస్వామి, వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యం

బేతంచెర్ల: ప్రజా సంక్షేమంతో పాటు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆర్‌ కొత్తపల్లెలో ఇన్‌చార్జ్‌ ఎంపీడీఓ దస్తగిరిబాబు, ఈఓ ఆర్డీ వెంకట రంగనాయక్‌, గ్రామ సర్పంచ్‌ మహాలక్ష్మి, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్‌ క్యాంప్‌ను ఎంపీపీ ప్రారంభించారు. వైద్యులు ఆర్‌ కొత్తపల్లె, ఆర్‌ బుక్కాపురం ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ ఇబ్రహీం, వైఎస్సార్‌సీపీ మండల, టౌన్‌ కన్వీనర్లు తిరుమలేశ్వర్‌రెడ్డి, ఖాజా, నాయకులు గూని నాగరాజు, బ్రహ్మనాయుడు, బలరాముడు, రమణ, వెంగలరెడ్డి పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె ఒకటవ గ్రామ సచివాలయం పరిధిలో ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు 600 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ నాగన్న, వైస్‌ ఎంపీపీ దస్తగిరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

663 మందికి వైద్య పరీక్షలు

సంజామల: మండల పరిధిలోని కానాల గ్రామంలో గురువారం ఎంపీడీఓ నాగకుమార్‌ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు శ్రీకాంత్‌, సుధ జయంతి, ప్రియాంక, శ్రావని, జాహ్నవి 663 మందికి వైద్య సేవలు అందించి వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. 12 మందికి జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు పద్మావతమ్మ, పంచాయితీ కార్యదర్శి విష్ణువర్ధన్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

466 మందికి వైద్య పరీక్షలు

అవుకు: మండల పరిధిలోని చనుగొండ్లలో గురువారం ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌ క్యాంప్‌ నిర్వహించారు. డాక్టర్లు జయేంద్రరెడ్డి, సుప్రవల్లిక, చర్మ వ్యాధి, చిన్న పిల్లల వైద్య నిపుణులు జనార్దన్‌, మంగ్యా నాయక్‌ 466 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

డోన్‌ రూరల్‌ : దేశంలో ఎక్కడ లేనివిధంగా మన రాష్ట్రంలో వైద్య రంగంలో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వెంకటనాయునిపల్లిలో గురువారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌ క్యాంప్‌ను ఎంపీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలో ఉన్న ప్రతి మనిషికి కూడ వైద్య అందించాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌ క్యాంపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామచంద్రుడు, సర్పంచ్‌ శీలం చంద్రశేఖర్‌నాయుడు, ఎంపీటీసీ జానకిరాం, వైఎస్సార్‌ సీపీ సీనియర్‌ నాయకులు రాంకుమార్‌యాదవ్‌, పెద్ది రాజు యాదవ్‌, రామకృష్ణ యాదవ్‌, ఐసీడీఎస్‌ సీడీపీఓ షంషాద్‌బేగం, సూపర్‌వైజర్‌ శోభరాణి, డాక్టర్లు రాంభూపాల్‌, అఖిల్‌ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు



మందులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ నాగకుమార్‌



కోవెలకుంట్లలో ఓపీ నమోదు చేసుకుంటున్న ప్రజలు

ప్యాపిలి: పేద, మధ్య తరగతి వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వరం అని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు సందర్శించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యాధికారులు రమ్యశిల్ప, రాజ్‌కుమార్‌ రెడ్డి, నుస్రత్‌ ఉ జోహరా, సాహిల్‌, నితీశ్‌ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పాలస్తీనాపై దాడులు ఆపాలి



నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

డోన్‌ రూరల్‌ : పాలస్తీనాపై ఇజ్రాయిలు చేస్తున్న దాడులు వెంటనే ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేష్‌ డిమాండ్‌ చేశారు. స్థానిక సీపీఐ సర్కిల్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులేష్‌ మాట్లాడుతూ పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్‌ చేస్తున్న దాడుల వెనుక అమెరికా హస్తం ఉందన్నారు. దాడుల మూలంగా అమాయక ప్రజలు ప్రాణాలు కొల్పోతున్నారని, ఇజ్రాయిల్‌ దాడులను ప్రతిఒక్కరూ ఖండించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునెప్ప, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య, అధ్యక్షుడు రఘురాంమూర్తి, ఏపీజీఎస్‌ జిల్లా కార్యదర్శి మోటారాముడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

బేతంచెర్ల: వడ్డెర్లను ఎస్టీలుగా గుర్తించాలని కోరుతూ శ్రీశైల దేవస్థానం అఖిల భారత వడ్డెర నిత్యాన్నదాన సత్ర కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు గురువారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్య, ఉపాధి, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో నేటికీ వడ్డెరులు వెనుకపడి ఉన్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో నాయకులు చల్ల రామ పుల్లయ్య, సుబ్బరాయుడు, చల్లా శివ, పెద్ది రాజు, లాలెప్ప, మద్దయ్య, రంగడు పాల్గొన్నారు.

విద్యుత్‌ స్తంభం ఢీకొన్న లారీ

బేతంచెర్ల: పట్టణంలోని స్టేట్‌ బ్యాంక్‌ సమీపాన కళ్లాల సంధు రోడ్డులో గురువారం లారీ విద్యుత్‌ స్తంభాన్ని ఢీకొట్టింది. స్థానికులు విద్యుత్‌ అధికారులకు సమాచారం ఇవ్వడంతో కరెంట్‌ సరఫరాను నిలిపి వేశారు. ఏడీ మధుసూదన్‌ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్‌ స్తంభం తొలగింపు పనులు చేపట్టారు.

రైతు సంక్షేమమే సీఎం జగన్‌ ధ్యేయం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



వైఎస్సార్‌ యంత్ర సేవ పథకం కింద రైతు సంఘానికి ట్రాక్టర్‌ అప్పగిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్‌ : సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రైతు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలో రూ.21.80లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17.50లక్షలతో నిర్మించిన హెల్త్‌ క్లినిక్‌లను గురువారం సర్పంచ్‌ గోరంట్ల వెంకటరమణ, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌ కాటసాని తిరుపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా వైఎస్సార్‌ యంత్ర సేవ పథకం కింద ఆ గ్రామ రైతు సంఘాలకు రెండు ట్రాక్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు పెట్టుబడికి ఏ మాత్రం ఇబ్బంది పడకూడదని సీఎం ఏటా రూ. 13,500 అందజేస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, ఎరువులతోపాటు వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని, రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సైతం విస్మరించి దగా చేశారని విమర్శించారు. సీఎం వైఎస్‌ జగన్‌ రైతులకు తాను మెనిఫెస్టోలో చెప్పిన హామీలతో పాటు ఇవ్వనివి కూడా ఎన్నో అమలు చేసి రైతు పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. పెట్టుబడి సాయం నుంచి దిగుబడులు అమ్ముకునే వరకు అండగా నిలుస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా కాటసాని రైతులను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఏఓ సుబ్బారెడ్డి, ఇన్‌చార్జ్‌ తహసీల్దార్‌ కిశోర్‌ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, అంబటి రవికుమార్‌ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డి బాలిరెడ్డి, రాఘవరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, కాటసాని రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, కొండారెడ్డి, మహేష్‌, శ్రీనివాసులు, తోకల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



బేతంచెర్ల: మద్దిలేటయ్యఆలయంలో సంతాన లక్ష్మిగా అమ్మవారు



బనగానపల్లె: నందవరంలో స్కంధ మాతగా అమ్మవారు



ప్యాపిలి : లలిత త్రిపురసుందరీ దేవి అలంకరణలో వాసవీ మాత



కోవెలకుంట్ల : ధనలక్ష్మిదేవి అలంకారంలో వాసవీమాత

స్కంధమాత అలంకారంలో శ్రీ చౌడేశ్వరిదేవి



సుమంగళిపూజలో భాగంగా చాట వాయినం ఇస్తున్న వాసవీ మహిళా మండలి సభ్యులు

దేవీ శరన్నవారోత్రత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరుగుతున్నాయి. బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఐదవ రోజు గురువారం స్కంధమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కోవెలకుంట్ల పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణానికి చెందిన వేణుగోపాలకృష్ణ, లక్ష్మీదేవి, మహేశ్వరావు, వెంకటరత్నమ్మ, మురళీ, శకుంతల దంపతులు పూజకు ఉభయదారులుగా వ్యవహరించారు. కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గీతాశ్రమంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు మహాచండిగా అలంకరణలో దర్శనమిచ్చారు. సంజామల మండల పరిధిలోని నొస్సంలో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి పార్వతీదేవిగా దర్శనిమిచ్చారు. బేతంచెర్ల మండల పరిధిలోని మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మి అలంకారంలో కొలువయ్యారు. బేతంచెర్ల అమ్మవారిశాలలో అమ్మవారికి మహిళలు సుమంగలి పూజలో భాగంగా చాటావాయునం ఇచ్చారు. అవుకులో వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి మహలక్ష్మీ దేవీ అలంకరణలో దర్శనమిచ్చారు. డోన్‌ కొండపేటలో వెలసిన అమ్మవారు మహాచండీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ కౌన్సిలర్‌ టమటం లక్ష్మిదేవి, కౌన్సిలర్‌ దినేష్‌గౌడ్‌ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ప్యాపిలిలోని శ్రీమత్కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు లలిత త్రిపుర సుందరీ దేవిగా పూజలు అందుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్‌



అవుకు: మహలక్ష్మీ దేవీ అలంకరణలో అమ్మవారు



కొలిమిగుండ్ల : మహాచండి అలంకరణలో...



సంజామల : పార్వతీదేవి అలంకారణలో అమ్మవారు



డోన్‌ టౌన్‌ : మహాచండీదేవికి పూజలు చేస్తున్న భక్తులు

కార్మికులను బానిసలుగా మారుస్తున్న కేంద్రం



సమావేశంలో మాట్లాడుతున్న ఓబులేష్‌

డోన్‌ రూరల్‌ : కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మికులను బానిసలుగా మారుస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేష్‌ మండిపడ్డారు. పట్టణంలోని నక్కి రామన్న భవనంలో గురువారం నిర్వహించిన ఏఐటీయూసీ జిల్లా జనరల్‌ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ దేశ ఆర్థిక సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానా, అంబానీలకు తాకట్టు పెడుతున్నాడని విమర్శించారు. కేంద్రం అవలంభిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్‌ 26,27,28 తేదీలలో చలో రాజ్‌భవన్‌ పేరుతో చేపట్టనున్న మహాధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునెప్ప, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌.రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, డిప్యూటీ కార్యదర్శి రమేష్‌బాబు, ఆర్గనైజింగ్‌ కార్యదర్శి బాలకృష్ణ, వర్కింగ్‌ ప్రసిడెంట్‌ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసాని



వాసవీమాతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్‌: బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో వెలసిన శ్రీవాసవీకన్య కాపరమేశ్వరిదేవి గురువారం మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఆర్యవైశ్య సంఘం పెద్దలు గాథంశెట్టి వేణుగోపాల్‌, పీఎస్‌ఎస్‌నారయణ, శ్రీరామవెంకట సుబ్రహ్మణ్యం తదితర నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఆర్యవైశ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌ కాటసానితిరుపాల్‌రెడ్డి, యాగంటి ఆలయ చైర్మన్‌ బుచ్చిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం పెద్దలు కెశివచంద్రయ్య, బింగిమళ్ల హనుమాన్‌ కుమార్‌, బచ్చుమధుసూదన్‌, నల్లగట్ల వెంకటేశ్వర్లు, నూకల వెంకట సుబ్బయ్య, ఎన్‌ విజయకుమార్‌, వెంకటసుబ్బయ్య, జక్కానాగరాజు, డాక్టర్‌ రవికుమార్‌, సముద్రాల చక్రపాణి, గుండారవికుమార్‌ తదితరులు పాల్గొన్నారు.